International Journal for Multidisciplinary Research (IJFMR)

E-ISSN: 2582-2160 ● Website: www.ijfmr.com ● Email: editor@ijfmr.com

# Sanskrit Drama Features
# సంస్కృత నాటక లక్షణాలు

**Dr. Bashetty Latha**

Lecturer, Telugum, Kurnool. A.P.

సంస్కృత నాటక లక్షణాలు నోరిభోగీశ్వరశర్మ తెలుగులో అనువదించిన "అభిజ్ఞాన శాకుంతలం – యజవ వానమూర్తి" లో ఈ విధంగా వివరించారు.

ఆశీర్వచన సంయుక్తా స్తుతిర్యస్మాత్ ప్రయుజ్యతే ।
దేవద్విజన్నృపాదీనామ్ తస్మాన్నాందీతి సంజ్ఞితా ॥

దేవతలు, బ్రాహ్మణులు, రాజు మొదలగు వారి యొక్క ఆశీర్వచనాలతో కూడినది కాని స్తుతి రూపమయినట్టిది కాని దేనినుండి మొదట ప్రయోగింపబడినదో దానికి నాంది అని పేరు.

దేవద్విజన్నృపాదీనామాశీర్వాద పరాయణా!
నందంతి దేవతా యస్మాత్తస్మాన్నాందీతి సంజ్ఞితా ॥

దేవతలు బ్రాహ్మణులు, నృపాదుల యొక్క ఆశీర్వాదంతో కూడినది నాంది. దేవతలు అందరూ ఈ నాందిచే ఆనందింతురు కావున దీనికి నాంది అని పేరు.

నాట్యోపకరణాదీని సూత్రమిత్యభిధీయతే ।
సూత్రం ధారయతీత్యర్థే సూత్రధారో నిగద్యతే ॥

నాట్యానికి సంబంధించిన సాధనాలు, పాత్రలు, పాత్ర విశేషాలు మొదలైనవి సూత్రమని చెప్పబడుచున్నవి. ఇట్టి సూత్రమును ధరించువాడు కనుక సూత్రధారుడు అని చెప్పబడుచున్నాడు.

సూత్రయన్ కావ్య నిక్షిప్త వస్తునేతృ కథా రసాన్ ।
నాందీశ్లోకేన నాంద్యంతే సూత్రధార ఇతి స్మృతః ॥

నాంది చివరి కావ్యం నందు ఉంచబడిన, కథా వస్తువు, నాయకుడు రసం మున్నగు వాటిని సూత్ర ప్రాయంగా సూచించువాడు సూత్రధారుడు అనబడును.

## ప్రస్తావన లక్షణం

నటీ విదూషకోవాపి పారిపర్శ్వ ఏవవా ।
సూత్రధారేణ సహితాః సంలాపం యత్ర కుర్వతే ॥

చిత్రైర్వా కై ఽ ్యః స్వకార్యోత్థైః ప్రస్తుతాక్షేపి భిర్మిథః

ఆముఖమ్ తత్తు విజ్ఞేయమ్ నామ్నా ప్రస్తావనాపి సా॥

నటి కాని, విదూషకుడు కాని, పారిపార్శ్వకుడు కాని సూత్ర ధారునితో కలిసినవారై సంలాపమును ఎందు చేయుదురో దానికి ప్రస్తావన లేక ఆముఖం అని పేరు. తమ కార్యమును సూచించునవి ప్రస్తుతార్థమును ఆక్షేపించు నవి, పరస్పరం చతురమగు వాక్యముతో చేయబడు ప్రసంగమునకు ఆముఖం అనిపేరు.

యది ప్రయోగ ఏకస్మిన్ ప్రయోగోన్యః ప్రయుజ్యతే ।

తేన పాత్రప్రవేశశ్చేత్ ప్రయోగాతిశయస్తదా ॥

ఒక ప్రయోగమందు మరొక ప్రయోగం కల్పింపబడిన దానిచే ప్రవేశం సూచించినచో అది నాటక ప్రారంభ ప్రయోగాతిశయంగా చెప్పుదురు.

విష్కంభలక్షణం

వృత్తవర్తిష్యమాణానాం కథాంశానాం నిదర్శకః ।

సంక్షిప్తార్థస్తు విష్కంభ ఆదావంకస్య దర్శితః ॥

మధ్యేన మధ్యమాభ్యాం వా పాత్రాభ్యాం సంప్రయోజితః ।

శుద్ధః స్యాత్ సతు సంకీర్ణో నీచమధ్య ప్రకల్పితః ॥

జరిగిపోయిన జరుగబోవు కథాంశములను చూపునట్టి సంగ్రహంగా సూచింపబడిన అర్థం కల్గినట్టిది. అంక ముల ఆదియందు కూర్చినచో అది విష్కంభమని చెప్పబడును. ఉత్తమ మధ్యమ పాత్రలతో ప్రయోగింపబడింది శుద్ధ విష్కంభమని చెప్పబడును. నీచ, మధ్య పాత్రలతో సూచింపబడినదానికి మిశ్ర విష్కంభమని పేరు.

ప్రవేశక లక్షణం

ప్రవేశకోనుదాత్తోక్త్యా నీచపాత్ర ప్రయోజితః ।

అంకద్వయాంతర్విజ్ఞేయః శేషం విష్కంభకే యథా ॥

ఉదాత్తత లేని నీచ పాత్రల చేత ప్రయోగింపబడినది. అంకముల మధ్యమున ఉం చబడినది జరిగిపోయిన జరుగబోవు వృత్తాంతములను తెలియచేయునది ప్రవేశికమని చెప్పబడును.

అంకావతార లక్షణం

- అంకావతారస్త ్వంకాంతో అంకాస్యాస్య విభాగతః ।
- ఆశ్రావ్యం ఖలు యద్వస్తు తదిహ స్వగతం మతమ్ ।
- సర్వశ్రావ్యం ప్రకాశం స్యాదశ్రావ్యం స్వగతం మతమ్ ।

పై మూడు పాదాలననుసరించి అంకావతార లక్షణాలను ఈవిధంగా చెప్పొచ్చు. వాని భావం.

అంకావతారం అనగా అంకము యొక్క చివర యందు మీది కథ యొక్క విభాగం తెలియచేయుట.

అందరికి వినిపింప తగినది ప్రకాశం అని చెప్పబడును. అందరికి వినిపింపతగనది స్వగతం అని చెప్పబడుతుంది.

త్రిపతాకాకరేణాన్యాన్ అపవార్యాంతరా కథామ్ ।
అన్యోన్యం మంత్రణమ్ యత్ స్యాజ్జనాంతే తజ్జనాంతికమ్ ॥

త్రిపతాక హస్తంతో ఇతరులను వారించి కథను చెప్పుట జనాంతికమగును. అన్యోన్యం మాట్లాడుకొనునది జనాంతికం అగును.

తద్భవేదప వారితమ్ ।
రహస్యంతు యదన్యస్య పరావృత్య ప్రకాశతే ॥
రహస్యం కథతే**ణ**న్యస్య

ఇతరులకు రహస్యం చెప్పినట్లయితే పక్కకు తిరిగి చెప్పునపుడు అపవారితమని చెప్పబడును.

పూర్వరంగ లక్షణం

యన్నాట్యవస్తునః పూర్వ రంగ విఘ్నోప శాంతయే ।
కుశీలవాః ప్రకుర్వంతి పూర్వరంగః స ఉచ్యతే ॥

నాట్యవస్తువు ప్రయోగించుటకు పూర్వం విఘ్నములు కలుగకుండుటకు కుశీలవులు చేయునటి ప్రయోగమును పూర్వరంగమని చెప్పుదురు.

అంక లక్షణం

అంక ఇతి రూఢశబ్దో భావైశ్చరసైశ్చ రోహయత్యర్థాన్ ।
నానావిధానయుక్తో యస్మాత్తస్మాద్ భవేదంకః ॥

భావములతోను, రసములతోను అర్థములను ఏవి మొలపింప చేయునో నానా విధానములతో అంకితమయి ంనట్టి దానిని అంకమందురు.

పంచసంధుల లక్షణం

అర్థ ప్రకృతయః పంచ పంచావస్థాసమన్వితాః
యథా సంఖ్యేన జాయంతే ముఖాద్యా పంచ సంధయః
ముఖం ప్రతిముఖం గర్భః సావమర్శోప సంహృతిః ॥

ఐదు అవస్థలతో కూడినట్టి అర్థ ప్రకృతులు కూర్చవలెను. 1) ముఖసంధి, 2) ప్రతి ముఖ సంధి, 3) గర్భసంధి, 4) విమర్శసంధి, 5) నిర్వహణ సంధి ఇవి కవి ప్రతిభతో ఏర్పరచినట్టివి. నాటిక కథాంశములకు సంగతిని తెలియజేయునట్టివి అగుచున్నవి. సంధి అనగా కలయిక కథాంశముల కలయికను సంధి అందురు.

నాయకలక్షణం

త్యాగీ కృతీ కులీనః సుశ్రీకో రూపయౌవనోత్సాహీ ।
దక్షోనురక్తలోకస్తేజో వైదగ్ధ్య శీలవాన్నేతా ॥

ఈ త్యాగం కలిగినవాడు, కార్యములందు నేర్పరితనం కలిగినవాడు మంచి ఐశ్వర్యం కలవాడు రూపం. యౌవనం, ఉత్సాహం కలిగినవాడు. సమర్థుడు అనురక్తులైన ప్రజలు కలవాడు నేర్పరితనం, మంచిశీలం కలిగినవాడు నాయకుడుగా ఉండవలెను.

కుసుమ వసంతాద్యభిదః కర్మవపుర్వేష భాషాద్యైః ।
హాస్యాకారః కలహరతిర్విదూషకః స్యాత్ స్వకర్మజ్ఞః ॥

వసంతుడు మొదలగు పేర్లు కలవాడు వేష భాషాదులతో తన కర్మకు తగిన శరీరం కలిగినవాడు హాస్యమును పుట్టించువాడు. కలహములందు ప్రేమ కల్గించువాడు. నాయకునికి మిత్రుడయినవాడు, నాయికానాయకులకు సంధానకర్త విదూషకుడని చెప్పవచ్చు.

అంతఃపురచరో వృద్ధో విప్రో గుణగణాన్వితః ।
సర్వకార్యార్థకుశలః కంచుకీత్యభిధీయతే ॥

అంతఃపురంలో తిరుగువాడు, విప్రుడయినవాడు, మంచిగుణ గణాలతో కూడినవాడు అన్ని కార్యాలను చేయుటయందు నేర్పుకలవాడు కంచుకి అని చెప్పబడును.

యే నిత్యం సత్యసంపన్నాః కామదోష వివర్జితాః ।
జ్ఞాన విజ్ఞాన సంపన్నాః కంచుకీయాస్తు తే మతాః ॥

ఎవరు ఎల్లప్పుడు సత్యంతో కూడినవారు కామదోషములు లేనివారలు, జ్ఞాన విజ్ఞానంతో కూడినవారు కంచుకీ అని చెప్పబడు ఇట్టి నాటక లక్షణాలు శాకుంతలమున యథా సంభవంగా కలవు.

ఇట్లు నాటకం గురించి, నాటక లక్షణాల గురించి "అభిజ్ఞాన శాకున్తలమ్" నాటకంలో నోరి భోగీశ్వర శర్మ గారిచే వివరింపబడ్డాయి.

## పాద సూచికలు

1. అభిజ్ఞాన శాకున్తలము, వ్యాఖ్యాత, నోరి బోగేశ్వర శర్మ – పేజి నెం. 76.
2. అభిజ్ఞాన శాకున్తలము, వ్యాఖ్యాత, నోరి బోగేశ్వర శర్మ – పేజి నెం. 77.
3. అభిజ్ఞాన శాకున్తలము, వ్యాఖ్యాత, నోరి బోగేశ్వర శర్మ – పేజి నెం. 77.
4. అభిజ్ఞాన శాకున్తలము, వ్యాఖ్యాత, నోరి బోగేశ్వర శర్మ – పేజి నెం. 77.
5. అభిజ్ఞాన శాకున్తలము, వ్యాఖ్యాత, నోరి బోగేశ్వర శర్మ – పేజి నెం. 78.